Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, జూన్ 8, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎలాన్ మస్క్



న్యూ డిల్లీ జూన్ 7 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్ ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య వివాదం రోజురోజుకూ ముదురుతున్నది. నిన్నమొన్నటి వరకు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ ఇద్దరూ ఇప్పుడు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవలే డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం వీరి మధ్య విభేదాలు కొత్త చర్చకు దారి తీశాయి.ట్రంప్‌తో విభేదాల వేళ ఎలాన్ మస్క్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి మస్క్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు.



# కాంగ్రెస్‌లో కొత్త వర్సెస్ పాత



## గత పదిరోజులుగా మీనాక్షి నటరాజన్ తెలంగాణలో మకాం

**హైదరాబాద్, జూన్ 7, (వాయిస్ టుడే)**

అక్కడ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు.. ఇక్కడ క్యాడర్‌లో కన్ఫ్యూజన్. కొత్త నేతలతో పాత నేతల లొల్లి.. వీటికి పరిష్కారం వెతకండి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరేలా కార్యాచరణ రూపొందించాలన్నారామె. గత పదిరోజులుగా తెలంగాణలో మకాం వేశారు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవ హారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్. పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వహించారు. వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలకు కొంతమంది అబ్జర్వర్స్‌ను నియమించి.. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంతనాలు జరిపారు. వారి సమస్యలను, సూచనలను నోట్ చేసుకున్నారు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి ఆయనతో కీలక విషయాలను చర్చించారు. పదిరోజుల పాటు నేతలతో మాట్లాడిన విషయాలను వివరించారు. చాలా నియోజకవర్గాల్లో నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఆధిపత్యపోరుతో పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడుతున్నారని రేవంత్‌కు చెప్పారు మీనాక్షి. చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్ బలహీనంగా ఉందన్నారు నటరాజన్. ప్రభుత్వ పథకాలను నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారన్నారామె. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపాలని రేవంత్‌కు తెలిపారు మీనాక్షి.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని భావిస్తున్నారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం కాకుండా ఉండేందుకే ఈ నిర్ణయమన్నారు సీఎం రేవంత్. మీనాక్షి నటరాజన్ సమీక్షల్లో చాలా మంది నేతలు జిల్లాలు, నియోజకవర్గాల్లో ఒక నేతపై మరొక నేత ఫిర్యాదులు చేసుకున్నారు. దాంతో పాటు ఆధిపత్యపోరుకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జిల్లాలు, నియోజకవర్గాల్లో నేతలు సోషల్ మీడియాలో చాలా వీక్‌గా ఉన్నారని, చాలా మందికి సోషల్ మీడియాపై అవగాహన లేదని, ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించి వివరాలు తెలియవని, వాటిపై వారికి అవగాహన లేకపోవడంతో జనాలకు వివరించలేకపోతున్నారని మీనాక్షికి ఫిర్యాదులు అందాయి. అన్ని విషయాలను ఆమె సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపవలసిందిగా ఆమె సీఎంను కోరారు. అలాగే కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని దీనికి చెక్ పెట్టాలని మీనాక్షి నటరాజన్ భావిస్తున్నారు. వీటన్నింటికి సంబంధించిన విషయాలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్ సమావేశాలు నిర్వహించనుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా

(మిగతా 2వ పేజీలో)




# సిటీలో మరో 3 ఫ్లైఓవర్లు

**హైదరాబాద్, జూన్ 7, (వాయిస్ టుడే)**

హైదరాబాద్‌ని విశ్వ నగరంగా అభివృద్ధి చేసి.. ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం కోసం మౌలిక వసతులను డెవలప్ చేయడం కోసం రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. అలానే నగరంలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్–సిటీ)ని ప్రారంభించిన సంగతి తెలిసిందేదీనిలో భాగంగా నగరం మొత్తం మీద 16 ప్రాంతాల్లో 20.14 కిలోమీటర్ల మేర రూ.2400 కోట్లతో వంతెనలు, అండర్‌పాస్‌లు, రహదారుల విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించనున్నారు. ఈప్రాజెక్ట్‌లో భాగంగా భాగ్యనరంలో విపరీతంగా రద్దీ ఉండే మూడు ప్రాంతాల్లో ఫ్లైఓవర్‌లు నిర్మించేందుకు రెడీ అవుతోంది. మరి ఆ ప్రాంతాలు ఏవి అంటే..హైదరాబాద్ సిటీలో.. వాహనాల రద్దీతో విపరీతమైన ట్రాఫిక్ ఉండే మూడు జంక్షన్లకు పరిష్కారం లభించబోతోంది. రేవంత్ ప్రభుత్వం హెచ్–సిటీ ప్రాజెక్టు కింద రూ.360 కోట్లతో మూడు ఫ్లైఓవర్‌లు, ఓ అండర్‌పాస్ నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఈక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇంతకు ఆ ఏరియాలు ఏవి అంటే.. బంజారహిల్స్ రోడ్డు నం.3లోని

(మిగతా 2వ పేజీలో)

# కవిత నెక్స్ట్ ఏంటీ?



**హైదరాబాద్, జూన్ 7, (వాయిస్ టుడే)**

కొన్ని రోజులుగా తాను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని కేసీఆర్.. ఆయనకు మద్దతుగా ధర్నా చేశాక కచ్చితంగా స్పందిస్తారని కవిత భావించారట.ఒక్క లేఖ. బీఆర్ఎస్‌తో ఆమె బంధంపై సస్పెన్స్‌ను కంటిన్యూ చేస్తోంది. కవిత బీఆర్ఎస్‌లో ఉన్నారా.? వీడారా అన్నది తేలని ప్రశ్నగా ఉంది. ఇదే సమయంలో ఆమె పొలిటికల్ ఫ్యూచర్ కూడా డైలమాలో పడిందన్న టాక్ వినిపిస్తోంది. తన అసంతృప్తి గళంతో కేసీఆరే పిలిచి మాట్లాడుతారని ఊహించారట కవిత. కానీ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందంటున్నారు. గులాబీ బాస్ కేసీఆర్ కవిత కామెంట్స్ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారని టాక్. ఏదైనా సమస్య ఉంటే డైరెక్టుగా తన దగ్గరకు వచ్చి చెప్పి ఉంటే బాగుండేదని..లెటర్ రాసి రాద్ధాంతం క్రియేట్ చేసిందనే ఆగ్రహంతో ఉన్నారట గులాబీబాస్ కేసీఆర్.పార్టీలో లోటుపాట్లపై కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత..తండ్రి కేసీఆర్ దేవుడని, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కామెంట్స్ చేసి పెద్ద చర్చకు దారితీశారు. తాను కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయ్యిందో తేల్చాలని పట్టుబట్టారు. ఇదే సమయంలో సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ పలు వ్యాఖ్యలు చేసింది కవిత. ఈ క్రమంలో కవిత ఏదో పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నారన్న చర్చ జరిగింది. అంతలోనే మళ్లీ రూట్ మార్చిన కవిత తండ్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిచ్చిన అంశంపై..హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర నిరసన తెలిపింది. అయితే ఆ ధర్నా చేయడం వెనుక కవిత ప్లాన్ వేరే ఉందని..ఆ స్ట్రాటజీ వర్కౌట్ అయినట్లు కనిపించడం లేదన్న టాక్ వినిపిస్తోంది.బీఆర్ఎస్‌లో కేసీఆరే సుప్రీం లీడర్. అందులో ఎవరికీ

(మిగతా 2వ పేజీలో)

# రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం

## సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించాం: హరీశ్



**హైదరాబాద్ జూన్ 7 వాయిస్ టుడే**

కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 'తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై

(మిగతా 2వ పేజీలో)

# రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు..

నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్ జూన్ 7 : గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనగొంతుక - ప్రజానేత్రం
ఆదివారం,
జూన్ 8, 2025

# రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా
# కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష



కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు.గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డీఎస్ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు.కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్‌డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటున్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష.' అని కేటీఆర్ అన్నారు.

# సింధూ జలాల ఒప్పందం పునరుద్ధరించండి..

## భారత్‌ను అబ్యార్తిస్తూ
## నాలుగు లేఖలు రాసిన పాకిస్థాన్

న్యూఢిల్లీ జూన్ 7 : పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందంపై పునరాలోచన చేయాలని పాకిస్థాన్ కోరుతోంది. ఇప్పటికే ఇండియాకు నాలుగు లేఖలు కూడా రాసినట్లు తెలుస్తోంది. సింధూ నదికి చెందిన నీళ్లు ఇండియా అడ్డుకున్న నేపథ్యంలో.. పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం మొదలైనట్లు కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేస్తూ సింధూర్ ఆపరేషన్ చేపట్టిన తర్వాత కూడా ఇండస్ వాటర్ ట్రీటీపై పాకిస్థాన్ లేఖ రాసినట్లు చెబుతున్నారు.ఉగ్రవాదం, వాణిజ్యం ఒకే విధానంగా ఉండడం కుదరదని ఇండియా తేల్చింది. రక్తం, నీళ్లు కూడా ఒకే చోట ప్రవహించదన్నారు. సిందూ జలాల ఒప్పందాన్ని పరస్పర విశ్వాసం, స్నేహం ఆధారంగా రూపొందించారు. కానీ సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతున్న పాకిస్థాన్ చర్యలను భారత్ ఖండిస్తోంది. పాకిస్థాన్ నీటి వనరుల శాఖ కార్యదర్శి సయ్యిద్ అలీ ముర్తాజా ఆ లేఖలను .. కేంద్ర జలశక్తి మంత్రిత్వ కార్యాలయానికి పంపినట్లు స్పష్టం అవుతున్నది. ఆ లేఖను మళ్లీ విదేశాంగ కార్యాలయానికి పంపారు.నీటి సంక్షోభాన్ని పరిష్కరించకుంటే ఆకలితో చస్తామని, సింధూ పరివాహక ప్రాంతం తమకు జీవాధారం అని, మూడో వంతు నీళ్లు తమకు దేశం బయటి నుంచి వస్తోందని, సిందూ బేసిన్‌పై 10లో 9 మంది ఆధారపడుతారని, 90 శాతం పంటలు ఆ జలాలపైనే ఆధారపడుతాయని, పవర్ ప్రాజెక్టులు, డ్యామ్‌లు అన్నీ సింధూ నదిపైనే కట్టారని, మాపై వాటర్ బాంబు పడినట్లు ఉందని, దాన్ని త్వరగా డిఫ్యూజ్ చేయాలని ఇటీవల పాకిస్థాన్ సేనేటర్ సయ్యిద్ అలీ జాఫర్ తెలిపారు. సింధూ, జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లజ్ నదులకు చెందిన నీటిని వాడుకునేందుకు 1960లో ఇండస్ వాటర్ ట్రీటీని ఏర్పర్చుకున్నారు.



# జూలై నెలలో కొత్త మున్సిపాల్టీకి ఎన్నికలు

హైదరాబాద్,
జూన్ 7, (వాయిస్ టుడే)




తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఈ నెల చివరి వారం లేదా జులై తొలి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. జిల్లా, మండల పరిషత్తులంటే ఎంపీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన, జెడ్పీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన ముగిసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విషయానికి వస్తే చాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం జనవరి 26, 2025న ముగిసింది. కొన్నింటికి 2021లో ఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం ఇంకా ఉంది. ఈ పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలన సాగుతోంది. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు కొన్ని మున్సిపాలిటీలకు 2021లో ఎన్నికలు జరిగాయి. వీటి పదవీకాలం 2026లో ముగియనుంది.తెలంగాణలో 12,991 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. అంతకు ముందు 12,769 పంచాయతీలు ఉండేవి. జిల్లాకో జిల్లా పరిషత్తు ఉంటుంది కాబట్టి, తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 33 జిల్లా పరిషత్తులు ఉంటాయి. వీటి పాలనా ప్రతినిధులుగా 33 మంది జెడ్పీటీసీలు ఉన్నారు. తెలంగాణలో 620 మండలాలు ఉన్నాయి. వీటికి మండల పరిషత్తు ఉంటుంది. వీటికి పాలనా ప్రతినిధులుగా 620 ఎంపీటీసీలు ఉన్నారు. తెలంగాణలో కొత్తగా 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. వీటికి కలుపుకుంటే 153కు పెరుగుతుంది. ప్రస్తుతం 131 మున్సిపాలిటీలు ఉన్నాయి.తెలంగాణలో కొత్తగా ఏర్పడిన/ప్రతిపాదించబడిన మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. ఈ వివరాలు ఇటీవల వచ్చిన వార్తలు మరియు ప్రభుత్వ ప్రకటనల ఆధారంగా ఉన్నాయి, కొన్నింటికి సంబంధించిన తుది నోటిఫికేషన్లు ఇంకా వెలువడాల్సి ఉండవచ్చు.

### కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఇవే

తెలంగాణలో ప్రస్తుతం 13 కార్పొరేషన్లు ఉండగా, కొత్తగా మూడు మున్సిపాలిటీలను కార్పొరేషన్ హోదాకు అప్‌గ్రేడ్ చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కొత్తగూడెం కార్పొరేషన్‌గా పాల్వంచ మున్సిపాలిటీ, సుజాత్ నగర్ మండలంలోని కొన్ని పంచాయతీలను విలీనం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్ ప్రక్రియ దాదాపు పూర్తయినట్లేనని అధికారులు చెబుతున్నారు. ఇక మంచిర్యాల, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ల ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయి.

### కొత్త మున్సిపాలిటీలు ఇవే

| | |
|---|---|
| ఖమ్మం జిల్లా | కల్లూరు |
| కామారెడ్డి జిల్లా | బిచ్కుంద |
| మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా | అలియాబాద్ |
| మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా | మూడు చింతలపల్లి |
| మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా | ఎల్లంపేట |
| రంగారెడ్డి జిల్లా | మొయినాబాద్ |
| రంగారెడ్డి జిల్లా | చేవెళ్ల |
| మహబూబాబాద్ జిల్లా | కేసముద్రం |
| సంగారెడ్డి జిల్లా | కోహిర్ |
| సంగారెడ్డి జిల్లా | గడ్డపోతారం |
| సంగారెడ్డి జిల్లా | గుమ్మడిదల |
| సంగారెడ్డి జిల్లా | ఇస్నాపూర్ |
| మహబూబ్‌నగర్ జిల్లా | దేవరకద్ర |
| ఖమ్మం జిల్లా | ఏదులాపురం |
| భద్రాద్రి కొత్తగూడెం జిల్లా | అశ్వరావుపేట |
| జనగామ జిల్లా | స్టేషన్ ఘన్‌పూర్ |
| నారాయణపేట జిల్లా | మద్దూర్ |
| ములుగు జిల్లా | ములుగు |

అయితే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు కూడా ఎన్నికలు జరుపుతారా లేదా అన్నది మాత్రం చూడాలి. ఇప్పటికైతే వీటి ఏర్పాటుపై అధికారులు తీవ్రంగా కసరత్తు నిర్వహిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి)

## కాంగ్రెస్‌లో కొత్త వర్సెస్ పాత

క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా కేబినేట్‌లో సమీక్ష చేయాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నారు. కాగా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు 17 సార్లు కేబినేట్ భేటీలు జరిగాయి

## సిటీలో మరో 3 ఫ్లైఓర్లు

ది లీలా హోటల్ జంక్షన్, పంజాగుట్ట నాగార్జున సర్కిల్ (ఎన్ఎఫ్‌సీఎల్)లో నిర్మాణం చేపట్టబోయే ఫ్లైఓవర్‌ల కోసం రూ.210 కోట్లు కేటాయించింది.అలానే రసూల్‌పుర ఎన్టీఆర్ చౌరస్తాపై.. బేగంపేట మెయిన్ రోడ్డును, మినిస్టర్ రోడ్డును కలుపుతూ నిర్మించబోయే ఫ్లైఓవర్‌కు గాను రూ.150 కోట్ల ఖర్చవతుందని అంచనా వేశారు. దీనికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పూర్తి కాగానే.. టెండర్లు పిలుస్తామని జీహెచ్ఎంసీ చెప్పుకొచ్చింది. ఈ ఫ్లైఓవర్లు అందుబాటులోకి వస్తే.. ఈ మూడు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది అంటున్నారఎన్ఎఫ్‌సీఎల్ చౌరస్తాలో నిర్మించబోయే ఫ్లైఓవర్ పొడవు నిర్మాణం 900 మీటర్లు. ఈ నిర్మాణ పనుల కోసం 13 ఆస్తులను సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. బంజారహిల్స్ రోడ్డు నం.1 నుంచి నాగార్జున సర్కిల్ మీదుగా రోడ్డు నం.3 వైపు వెళ్లే వాహనాల కోసం రెండు లైన్ల ఫ్లైఓవర్ రానుంది. దీని పొడవు 900మీటర్లు. అలానే పంజాగుట్ట నుంచి బంజారహిల్స్ రోడ్డు నం.3 మీదుగా శ్రీనగర్‌కాలనీకి రెండు లైన్ల అండర్‌పాస్ రాబోతుంది. దీని పొడవు 340 మీటర్లు.వీటితో పాటుగా కేబీఆర్ పార్కు నుంచి పంజాగుట్ట వైపు లీలా హోటల్ జంక్షన్ వద్ద మూడు లైన్ల ఫ్లైఓవర్ రానుంది. దీని పొడవు 600 మీటర్లు. ఈ రెండు నిర్మాణ పనుల కోసం 46 ఆస్తులను సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. అలానే బేగంపేట నుంచి సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డుకు వెళ్లే దారిలో.. ఎన్టీఆర్ జంక్షన్‌లో మెట్రో మార్గం మీదుగా ఫ్లైఓవర్‌ని నిర్మించబోతున్నారు. దీని పొడవు 740 మీటర్లు.. ఇందుకోసం 8 ఆస్తులను సేకరించాల్సి ఉంది. దీనిపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ భూసేకరణపై క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేపట్టారు.

## కవిత నెక్స్ట్ ఏంటీ?

అనుమానాలు లేవు. అలాంటి కేసీఆర్‌కు మద్దతుగా కవిత ధర్నా చేస్తే అక్కడ ఒక్క గులాబీ జెండా కూడా కనిపించలేదు. కవిత ఇన్వైట్ చేశారో లేదో..లేక ఆమె పిలిచినా ఎవరు రాలేదేమో కానీ..ఒక్క బీఆర్ఎస్ లీడర్ కూడా ఆమె నిర్వహించిన ధర్నా వైపు రాలేదు. గతంలో కవిత ఎప్పుడు కార్యక్రమాలు నిర్వహించినా పోటా పోటీగా వచ్చి అటెండెన్స్ వేయించుకునే గులాబీ పార్టీ నేతలు ఇప్పుడు మాత్రం మొహం చాటేశారు.అయితే కవిత ఇన్ని రోజులు చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు. ఇప్పుడు కేసీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన మహాధర్నా మరో ఎత్తని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. తెలంగాణ జాగృతి పేరుతో వందల కార్యక్రమాలు చేసిన కవితకు ప్రతీ సందర్భంలో మద్దతుగా వెంట నడిచింది బీఆర్ఎస్ క్యాడర్. ఎక్కడైనా..ఎప్పుడైనా కవితను నెత్తిన పెట్టుకుని చూసుకున్నారు గులాబీ పార్టీ కార్యకర్తలు. కానీ తండ్రి కేసీఆర్‌కు ఆమె రాసిన లేఖ లీక్ తరువాత సీన్ మొత్తం మారిపోయింది.కేసీఆర్ అంటే బీఆర్ఎస్, బీఆర్ఎస్ అంటే కేసీఆర్. అలాంటి ఆయనకు మద్దతుగా చేసిన ధర్నాలో గులాబీ జెండాలు, కండువాలు పెట్టకపోవడమంటే కవిత తనకు తానుగా పార్టీకి దూరం అవుతున్నారా అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఇన్నాళ్లు కవిత ఏం మాట్లాడినా, లేఖలు రాసినా ఆమె ప్రయాణం మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉంటుందని అనుకున్నారంతా. కానీ రోజు రోజుకు ఆమె తీరు చూస్తోంటే మాత్రం బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకున్నట్టే కనిపిస్తోందన్న చర్చ జరుగుతోంది.కవిత కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ తర్వాత ఆమె అమెరికా నుంచి వచ్చినప్పటి నుంచి ఏ కార్యక్రమంలో పాల్గొన్నా బీఆర్ఎస్ జెండా కానీ, ఆ పార్టీ నేతలు గాని ఆమె కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించడం లేదు. దీన్ని బట్టే పార్టీ కవితను దూరం పెట్టేసిందని, ఆమె ఇప్పుడు ఒంటరి అయ్యారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నేతలు కనీసం కవిత పేరే ఎత్తడం లేదంటున్నారు.ఎమ్మెల్సీ కవిత జోలికి ఎవ్వరూ వెళ్లొద్దని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశించిందన్న అన్న టాక్ వినిపిస్తోంది. లేదంటే ఎందుకొచ్చిన గొడవ అనుకుంటూ నేతలే ఆమెతో గ్యాప్ మెయింటెన్ చేస్తున్నారా అన్న చర్చ జరుగుతోంది. ఇక కేసీఆర్ ను ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యంగా ఇందిరాపార్క్ దగ్గర చేపట్టిన దర్నాకు బిఆర్ ఎస్ కేడర్ పూర్తిగా దూరంగా ఉండటం%ొ%ధర్నాకు కూడా పెద్దగా స్పందన లేకపోవడానికి తోడు కనీసం కేసీఆర్ నుండి పిలుపుకూడా రాకపోవడంతో ఇప్పుడేం చేయాలో పాలుపోక కవిత టీం ఆందోళన చెందుతోందట కొన్ని రోజులుగా తాను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని కేసీఆర్..ఆయనకు మద్దతుగా ధర్నా చేశాక కచ్చితంగా స్పందిస్తారని కవిత భావించారట. కానీ ఫామ్ హౌజ్ నుంచి మాత్రం నోరెస్పాన్స్. దీంతో కవిత చాలా నిరాశ చెందారనే చర్చ తెలంగాణ జాగృతి వర్గాల్లో జరుగుతోంది. దీంతో కవితను పార్టీ వద్దనుకుంటోందా.? లేక ఆమెనే పార్టీకి దూరంగా ఉంటున్నారా అన్న చర్చ మొదలైంది. ఏదేమైనా కవిత నెక్ట్స్ స్టెప్ ఏంటి అంటే ఇప్పటికిప్పుడైతే ఏం చెప్పలేని పరిస్థితి అంటున్నారు. ఆమె రాజకీయ భవితవ్యం ఏంటన్నది ఎవ్వరికి అంతుపట్టడం లేదంటున్నారు. బీఆర్ఎస్‌తో కవిత బంధం తెగినట్లేనా.? లేక ఆమెనే ఓ మెట్టు దిగి కేసీఆర్ గతంలో చెప్పినట్లు సైలెంట్ అయిపోతారా అన్నది వేచి చూడాలి.

## రాష్ట్రానికి
## కల్పతరువు కాళేశ్వరం

కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే.తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థ్యం కేవలం 11 టీఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు.అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం.' అని హరీశ్‌రావు అన్నారు.కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.



# సెలవుల ముగిస్తుండటంతో భక్తుల రద్దీ.....

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో సెలవులు ముగిస్తుండటంతో యాదగిరిగుట్ట ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది.. వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 4గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంటన్నర సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడిగా కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు,ఆలయ మాఢ వీధుల్లు,కళ్యాణకట్ట, పుష్కరిణి, కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి.. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దేవస్థాన మాడవీదులు, Q లైన్స్ పరిశీలించిన కార్యనిర్వాహణాధికారి శ్రీ వెంకట్రావు IAS వారు Q లైన్స్, భక్తుల రద్దీ అధికముగా ప్రదేశములలో కూల్ వాటర్, మజ్జిగ పంపిణీ ఏర్పాట్లు చేసారు. భక్తులు తమ అమూల్య సలహాలు సూచనలు మరియు ఫిర్యాదులు అందజేయుటకు భక్తులకు అందుబాటులోఉండేంశుకు ప్రధాన కార్యాలయము, మరియు ఆలయము, రిసెప్షన్, ప్రసాద విక్రయశాల వద్ద సూచనలు, సలహాలు, ఫిర్యాదుల ( Suggestion - Complaint Box) బాక్స్ ఏర్పాటు చేయించుట జరిగినది.

## ఉప్పల్ సీనియర్ జర్నలిస్ట్ సురేష్ మృతికి సంతాపం తెలియజేసిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఇటీవల మృతి చెందిన ఉప్పల్ ప్రజా దర్బార్ దినపత్రిక జర్నలిస్ట్ మాదిరాజ్ సురేష్ కు ఉప్పల్ ప్రెస్ క్లబ్ భవనంలో ఉప్పల్ జర్నలిస్టులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యుడు సురేష్ ప్రెస్ క్లబ్ కు, ప్రజలకు చేసిన సేవలను ప్రెస్ క్లబ్ సభ్యులు గుర్తు చేసుకున్నారు. కాగా ప్రెస్ క్లబ్ నిర్మాణం నుంచి మొదలుకొని క్లబ్బు అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసుకున్నట్లు పలువురు జర్నలిస్టులు వ్యాఖ్యానించారు. అదేవిధంగా.. వారం పది రోజుల్లో ఉప్పల్లో సురేష్ సంస్మరణ సభ ఏర్పాటు చేయనున్నట్లు, తేదీని కూడా త్వరలో ప్రకటించనున్నట్లు అందుకుగాను,సురేష్ స్నేహితులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు,జర్నలిస్టులు పాల్గోనాలని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.



## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల

హైదరాబాద్ 7 జూన్( వాయిస్ టుడే ): ఐ వి ఎఫ్ రంగారెడ్డి జిల్లా మహిళ విభాగ్ ఆధ్వర్యంలో మనికొండ మర్రిచెట్టు దగ్గర (IVF) రంగారెడ్డి జిల్లా మహిళ విభాగ్ అధ్యక్షురాలు బండ సంయుక్త గారి ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద వితరణ కార్యక్రమంనీ ప్రారంభించిన టిపిసిసి (TPCC) ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త IVF ప్రధమ మహిళ ఉప్పల స్వప్న ఈ సందర్భగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం గొప్పది అని ఆయన అన్నారు.

అన్నప్రసాద వితరణ ద్వారా అనేక మంది కి ఆకలి తీర్చిన వారిని అవుతాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో IVF మహిళా విభాగ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అనూష , కోశాధికారి శ్వేత , అడిషనల్ జనరల్ సెక్రెటరీ లావణ్య. మాధురి, చవత, స్వప్న. కటకం శ్రీనివాస్ గుప్త , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజుల , అర్చన , జూబ్లీ హిల్స్ IVF మహిళ విభా గ్ అధ్యక్షురాలు స్వాతి , చింతల రజినీకాంత్ గుప్త , లోకేష్, శ్రీనివాస్ ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఆర్థిక అభ్యున్నతికి కృషి

### రుద్రారంలో పిఎసిఎస్ దుకాణాల సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి.

పటాన్చెరు : వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునికతను జోడించి అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రైతుల ఆర్థిక అభ్యున్నతికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు దన్నుగా నిలవాలని ఆయన కోరారు. పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని పిఎసిఎస్ ఆవరణలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన దుకాణాల సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని రైతులు పండించిన పంటల నిలువ కోసం ఆధునిక గోదాములు నిర్మించడం జరిగిందని తెలిపారు. దుకాణాల సముదాయాలు ద్వారా పిఎసిఎస్ లకు ఆర్థిక లభ్యత పెరుగుతుందని తెలిపారు. రానున్న వర్షాకాలంలో అర్హులైన రైతులకు. రుణాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు ఆర్థిక అభ్యున్నతిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన పిఎసిఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు హరిప్రసాద్ రెడ్డి, మన్నె రాజు, మండల ప్రత్యేక అధికారి హరి శంకర్ గౌడ్, రాజకుమార్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, సహకార సంఘం పాలక మండలి డైరెక్టర్లు, గ్రామ పెద్దలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి అందజేత



పటాన్చెరు : ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ జయలక్ష్మి నగర్ కాలనీకి చెందిన కె. పున్నయ్యగత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఎంఎల్ఏ జిఎంఆర్ చేతుల మీదుగా పున్నయ్య కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగన్, తదితరులు పాల్గొన్నారు.



## త్యాగాలకు ప్రతీకగా పవిత్రకు నిదర్శనం బక్రీద్

### కాంగ్రెస్ పార్టీకి నేత చున్ను పాషా

కూకట్పల్లి, జూన్ 7(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని లోని ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి చాలా గొప్పదని, విభిన్న కులాల మతాల సమ్మేళనమని ముస్లింలు అతి పవిత్రంగా జరుపుకునే త్యాగానికి నిదర్శనం బక్రీద్ పండుగలో వారు సంపాదించే సంపాదనలో ఇతరులకు పంచిపెట్టడం చాలా గొప్ప విషయమని భారతదేశం సర్వమతాల సమ్మేళనమని అన్ని మతాలు కలిసి పండుగలు జరుపుకునే సాంప్రదాయం మనదేశంలో దేశంలో ఉందని మన దేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ ముందుకు పోదామని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకున్నారని ఈదుల్ అల్లా దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఒక్కరినొక్కరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్య క్రమంలో మూలూసాబ్, మహ్మద్ , చున్ను పాషా, మోయిజు పాల్గొన్నారు.

## ఎస్.ఇందిరకు అనువర్తిత గణితంలో పీహెచ్డీ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్. ఇందిర డాక్టరేట్ కు అర్హత సాధించారు. లంబ కోన్ పై ఎంహెచ్డీ నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యలపై డబుల్ డిఫ్యూజన్ ప్రభావాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన గణిత నమూనా, నానోఫ్లూయిడ్ డైనమిక్స్ రంగానికి గణనీయమైన కృషిని సూచిస్తోంది.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఇందిర పాక్షిక అవకలన సమీకరణాలను డైమెన్షనల్ కాని సాధారణ అవకలన సమీకరణాలుగా రూపొందించడం, మార్చడం ద్వారా బలమైన గణన చట్రాలను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. షూటింగ్ టెక్నిక్ తో కలిపి నాల్గవ-ఆర్డర్ రంజ్-కుట్టా పద్ధతిని ఉపయోగించి వీటిని పరిష్కరించారన్నారు. ఆమె నిశితమైన విశ్లేషణ వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైల్ లను అన్వేషించిందని, మ్యాట్ ల్యాబ్, మేథమెటికా ఉపయోగించి నిర్వహించిన సంఖ్యా అనుకరణల ద్వారా కొత్త అంతర్దృష్టులను అందిస్తోందని తెలియజేశారు.



డాక్టర్ ఇందిర సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ ఇందిర సాధించిన విజయం, అత్యాధునిక పరిశోధనలను పెంపొందించడానికి, విభాగాలలో నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి గీతం దృఢమైన నిబద్ధతను చాటిచెబుతోందన్నారు.



## బోడుప్పల్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

వాయిస్ టుడే న్యూస్, జూన్ 07 బోడుప్పల్ : త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక “ఈద్ అల్ అధా “ ప్రార్థనలు నిర్వహించారు. ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్,మహబూబ్ అలీ, ఖాదర్,హమీద్,పాషా,షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## కొండపై భక్తుల ఫిర్యాదుల బాక్సుల ఏర్పాటు..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము భక్తుల సౌకర్యార్థము కార్యనిర్వహణాధికారి వెంకట్రావు కొండ పైన భక్తులు తమ ఫిర్యాదులు సమర్పించుటకు గాను, అమూల్య సలహాలు సూచనలు మరియు ఫిర్యాదులు అందజేయుటకు భక్తుల సౌకర్యార్థమై దేవస్థాన ఇంజనీరింగ్ విభాగము వారిని ఆదేశించగా వారు వెంటనే భక్తులకు అందుబాటులో ఈ దిగువ ప్రదేశములలో సూచనలు, సలహాలు, ఫిర్యాదులు సమర్పించుటకు గాను ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయడమైనది. వాటి వివరములు ఈ దిగువ ప్రకారముగా కలవు.

ప్రధాన కార్యాలయము పి.ఆర్.ఓ. కార్యాలయము ముందుడోనర్ సెల్ క్యూ కాంప్లెక్స్ ,తులసి కాటేజి ప్రసాదముల విక్రయము ముందు. ఇట్టి ఫిర్యాదుల బాక్సుల వలన భక్తులకు మరింత సౌకర్యములు చేకూరుటకు అవకాశము కలదని తెలిపారు.



## భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక ‘బక్రీద్’

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## వడివడిగా సాగుతున్న ఉప్పల్ కురుమసంఘం పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లోని భారత్ నగర్ లో రూ.30 లక్షలతో చేపడుతున్న ఉప్పల్ కురుమ సంఘం రెండవ అంతస్తు భవన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి శనివారం పనులను ఉప్పల్ కురుమసంఘం నాయకుల తో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ,జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ,వెలుగు గుట్ట దేవస్థానం చైర్మన్ జన్ని రఘు కురుమ,ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ,సల్లా ప్రభాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ ,సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ, సంగం నాయకులు బట్టికిరి బీరప్ప ,కురుమ యువత అధ్యక్షులు ముత్యం రాకేష్ కురుమ ,మహిళా అధ్యక్షురాలు బండారు మంజుల, సోము బాలమణి కురుమ ,మోటే నరసింహ కురుమ ,లతా గొరిగే లలిత బట్టికిరి కుమార్ గొరిగే మహేష్ కురుమ బర్ల బాలరాజ్ అడ్వకేట్ సోము బాలకృష్ణ బచ్చా రాము గొరిగే శివాజీ కురుమ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 8 జూన్ 2025

## హరితహార పురస్కారం లభించిందడం గర్వంగా ఉంది

### రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈఓ డా. ఎన్. యోబు



కూకట్‌పల్లి, జూన్ 7(వాయిస్ టుడే): ప్రకృతిని రక్షించే దిశగా అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా సంస్థ రాందేవ్ రావ్ ఆసుపత్రికి ఈ సంవత్సరం యశోద హాస్పిటల్ మరియు హెల్ప్ ఆర్గనైజషన్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రికి హరిత పురస్కారం లభించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లిలోని రాందేవ్ ఆసుపత్రిని కూకట్ పల్లి ఊపిరితిత్తుల అభివర్ధించడం జరిగింది. గురించి వివరించారు. ఈ పురస్కారం పచ్చదనం పరిరక్షణ గురించే కాకుండా సేఫ్ బయో మెడికల్ వాడకం, ఎస్టీపీపీ సోలార్ వాడకం గురించి కూడా పరిణలోకి తీసుకొని ఇవ్వడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాట్లు, ఆకుపచ్చ పరిసరాల ఏర్పాటులో సంస్థ చేసిన నిరంతర శ్రమకు ఈ పురస్కారం ఒక ప్రేరణగా నిలుస్తుందని మాకు లభించిన గౌరవం లభించినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంగా పర్యావరణ హిత కార్యకలాపాలు కొనసాగిస్తామని, రాందేవ్ ఆసుపత్రి సీఈఓ డా. ఎన్. యోబు, డా.స్వాతి రెడ్డి తెలిపారు.

## త్యాగాలకు ప్రతీకగా పవిత్రకు నిదర్శనం బక్రీద్



కూకట్‌పల్లి, జూన్ 7(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బక్రీద్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా (ఉమర్) శనివారం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి చాలా గొప్పదని, విభిన్న కులాల మతాల సమ్మేళనమని ముస్లింలు అతి పవిత్రంగా జరుపుకునే త్యాగానికి నిదర్శనం బక్రీద్ పండుగలో వారు సంపాదించే సంపాదనలో ఇతరులకు పంచిపెట్టడం చాలా గొప్ప విషయమని భారతదేశం సర్వమతాల సమ్మేళనమని అన్ని మతాలు కలిసి పండుగలు జరుపుకునే సాంప్రదాయం మనదేశంలో దేశంలో ఉందని మన దేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ ముందుకు పోదామని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకున్నారని ఈదుల్ అల్లా దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖాజ, ఎండి. రహమత్, ఎండి. అద్నాన్, ఇర్షాన్, ఇస్రార్ తదితరులు ప్రార్థనలో పాల్గొన్నారు.



## ఉత్తమ విద్యా సంస్థగా తీర్చిదిదెందుకు కృషి చేస్తా: తిగుళ్ల పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): సితాఫలమండీ ప్రభుత్వ డిగ్రీ కాలేజి ని ఉత్తమ విద్యా సంస్థగా తీర్చిదిద్దేలా తమ వంతు కృషి చేస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గా కొత్తగా నియమితురాలైన డాక్టర్ జి.బంగ్ల భారతి శనివారం పద్మారావు గౌడ్ తో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. కొత్త భవనాల నిర్మాణం, ఇతరత్రా అంశాల్లో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ 2015 లో తమ కృషి కారణంగా సితాఫలమండీ స్కూల్ లో జూనియర్ , డిగ్రీ కాలేజీలు ఎర్పటయ్యాయని తెలిపారు. కొత్త భవనాల నిర్మాణానికి రూ.29.75 కోట్ల మేరకు నిదులను గతంలో మంజూరు చేయించమని తెలిపారు. డిగ్రీ కాలేజీని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ భారతి తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.



## స్వీట్స్‌లో నాణ్యత పాటించాలి

### బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్

సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజలందరూ ఎంతో ఇష్టంగా తినే స్వీట్స్ ను ఎల్లప్పుడూ నాణ్యమైనవిగా తయారు చేసి ప్రజలకు అందించాలని బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ అన్నారు. హిరాలాల్, జిత్తు ఆధ్వర్యంలో లాలాపేటలో ఏర్పాటు చేసిన నూతన బాలాజీ హిరాలాల్ స్వీట్ హౌస్ను శనివారం ముఖ్యఅతిథిగా వెంకటేష్ గౌడ్ హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగం కోసం కాకుండా ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ స్వతహాగా బిజినెస్ లో రాణించాలని ఆకాంక్షించారు. క్వాలిటీ క్వాంటిటీతో అన్ని రకాల మిఠాయిలను అందించినప్పుడే పేరు ప్రఖ్యాతలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్, రామ్ వర్మ, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను మోసం చేస్తోంది...

## ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి....

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి...



సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు ఇచ్చిన హామీలలో ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తోందని, వెంటనే ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.

శనివారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మా నాయక్ అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జూలకంటి రంగారెడ్డి, శ్రీరామ్ నాయక్ లు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గిరిజన హామీలను అమలు చేస్తామని ఆనాడు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తోందని విమర్శించారు. గిరిజన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని గిరిజన ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. హామీల అమలు ఆలస్యం వల్ల గిరిజనులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ రాజ్యాంగ బద్ధ అధికారాలు కలిగిన 5వ షెడ్యూల్ ప్రాంతంతో పాటు గిరిజనులకు అనేక హక్కులు, చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. గిరిజన ఎమ్మెల్యే లతో కూడిన గిరిజన సలహా మండలిని, గిరిజన శాఖా మంత్రిని ఇప్పటివరకు నియమించకుండా గిరిజనులను అవమానపరుస్తోందని ఆరోపించారు. గిరిజనులు ఎదుర్కోంటున్న సమస్యలను విన్నవించు కోవడానికి కూడా అవకాశం లేకుండా ముఖ్యమంత్రి వద్దే గిరిజన శాఖ ఉండటం వల్ల గిరిజన సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రకటించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో నేతలు హెచ్చరించారు. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, , రాష్ట్ర ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు భూక్యా వీరభద్రం, గూగులోత్ భీమా సాహెబ్,ఎం.బాలు నాయక్,చందు నాయక్, అశ్వినీ,భూక్యా హరి,ఎర్రా నాయక్, అమర్ సింగ్,బాల్యా నాయక్,గోపి,దీప్లా, రాంకుమార్, మహిపాల్ నాయక్,వెంకట్రామ్ నాయక్ తదితరులతోపాటు అన్ని జిల్లాల నుండి రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై పెన్షనర్స్ సంఘాలే ఉద్యమించాలి

### స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్....



సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్స్ సంఘాలే ఉద్యమించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు శనివారం చిక్కడపల్లిలో జరిగిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజేంద్ర బాబు, ఎంవి నర్సింగరావు, నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గం అనేక సమస్యలపై చర్చించిన తెలంగాణ రాష్ట్ర పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవి చర్చలో చర్చించకపోవడంతో పెన్షనర్లులో తీవ్ర నిరాశ ఎదురయిందన్నారు. ఐదు డిఏ బకాయిలు, పిఆర్సి, హెల్త్ కార్డు, నగదు రహిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు ప్రథమ స్థానం

### డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్



సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): శాంతి భద్రతల పరిరక్షణ, టెక్నికల్ విషయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలంగాణ పోలీస్ కంప్లైట్ అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యాదవ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ తెలంగాణ పోలీస్ కంప్లైట్ అథారిటీ సభ్యులుగా నియమితులైనందున సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ జరిగే శాంతి భద్రతలను పరిశీలించి అక్కడ అమలు చేస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడటంలో తన వంతు పాత్రను పోషిస్తానని చెప్పారు. పోలీస్ వ్యవస్థకు సమాజంలో మంచి గౌరవం ఉందని అయితే కొంత మంది దుర్వినియోగం చేస్తున్నందున అలాంటివి జరగకుండా ఉండేందుకు పోలీస్ కంప్లైట్ అథారిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. యాదవ్ విద్యావంతుల వేదిక అధ్యక్షులు చెలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాలలో జనాభా దమాషా ప్రకారం తమ హక్కులను సాధించుకోవాలన్నారు. యాదవ్లకు జనాభా దమాషా ప్రకారం తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. యాదవ్ లు అంతా తమ ఓట్లను తమకే వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ విసి డాక్టర్ జిఎన్ శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాద్ యాదవ్, యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ యాదవ్, ముక్కమల వెంకట్, వట్టె జానయ్య, సురేంద్ర రాజ్, డాక్టర్ బాలు యాదవ్, అచ్చుత యాదవ్, దూది మెట్ల శ్రీనివాస్, పాక కుమారస్వామి, శ్రీహరియాదవ్, ముత్తయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యారంగాల్లో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం...

### నూతన విద్యా విధానం పేరుతో ఫీజుల దోపిడి...

### ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు....

సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): నూతన విద్యా విధానంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని జొప్పిస్తూ మతం పేరుతో సిలబస్ లు పెడుతున్నారని, నూతన విద్యా విధానం పేరుతో అధిక ఫీజుల దోపిడీ చేస్తున్నారని, జాతీయ ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు విపీ సాను, మయూక్ బిశ్వాస్ లు విమర్శించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని, ఎన్సీఈఆర్టీ పుస్తకాల్లో దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన మహనీయుల చరిత్రలను తొలగిస్తున్న పరిస్థితి ఉందన్నారు. బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందనీ, యూనివర్సిటీలలో విద్యలో మత విద్వేషాలు సృష్టించే విధంగా తనకు అనుగుణంగా ఉన్న వైస్ ఛాన్స్ లను నియమిస్తున్నారని, నూతన విద్యా విధానం పేరుతో దేశంలో విద్యను ప్రైవేటీకరిస్తున్నారని అన్నారు. సిబిఎస్సి సెంట్రల్ యూనివర్సిటీలలో ఫీజులు అధికంగా పెంచుతున్నారనీ, అందువల్ల బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారనీ అన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యా విధానం రద్దు చేయాలనీ, సెంట్రల్ యూనివర్సిటీల భూముల పరిరక్షణ కై ప్రత్యేక చట్టం తీసుకురావాలనీ డిమాండ్ చేశారు. విద్య కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ మత ఉన్మాదాన్ని ప్రోత్సహించద్దని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ ఈ దేశంలో శాస్త్రీయ విద్యా విధానం కోసం నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందనీ, అందరికీ విద్య అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని, కామన్ విద్యా విధానం అమలు చేయాలనీ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ 27 నుండి వరకు కోజికోడ్ లో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ 18 వ అఖిలభారత మహాసభలలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన చర్చించి భవిష్యత్ కార్యాచరణ పొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షురాలు డిప్సీత దార్, నితీష్ నారాయణ ,దినిత్ డేంట,అశోక్, జాతీయ సహకార దర్శి ఆదర్శ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్. రజనీకాంత్ .టి నాగరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ పాల్గొన్నారు.

## మాదిగ సమాజంలో పరిపూర్ణమైన మార్పు.. ఆది పురుష ధర్మ సమాజ ఆశయం

### ప్రొఫెసర్ తిరుపతి.....



సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): మాదిగ సమాజంలో పరిపూర్ణమైన మార్పు తీసుకురావడమే ఆది పురుష ధర్మ సమాజ యొక్క ఆశయమని ఆది పురుష సమాజా ప్రచారం ప్రధాన ధర్మకర్త ప్రొఫెసర్ ఏ కు తిరుపతి అన్నారు. శనివారం లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్ లో ఆది పురుష ధర్మ సమాజ నిబంధనావలి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రొఫెసర్ ఏ కు తిరుపతి, సఫాయి కార్మిక సంఘం మాజీ చైర్మన్ చింత సాంబమూర్తి, బిఎల్ఎఫ్ పార్టీ వ్యవస్థాపకులు నల్ల సూర్యప్రకాష్ లు హాజరై మాట్లాడారు. ఆది పురుష ధర్మ సమాజ మాదిగ మాదిగ ఉప కులాల సమగ్ర జ్ఞాన సముదాయాన్ని ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తుందనీ, ఆది పురాణాలను సామాజిక చరిత్రను అధ్యయనం చేస్తూ సమాజంలో అత్యుత్తమమైన సమూహంగా మాదిగలు ఎదుగుదలకు మానసిక ధైర్యాన్ని వికాసాన్ని అందిస్తుందనీ అన్నారు. ఆది పురుష ధర్మ సమాజం మాదిగలను భక్తి, భుక్తి, విముక్తి మార్గ అన్వేషణలో ముందుకు నడిపిస్తూ ప్రకృతిలో పంచభూతాల శక్తిని పొందుటకు కావలసిన శిక్షణ అందిస్తుందన్నారు. మాదిగలు సామాజికంగా చైతన్యం పొందునట్లు అనేక రకాల కార్యక్రమాలను రూపొందిస్తూ జాగ్రత్త పరుస్తూ సృష్టిలో దేవతల మనుగడ ఆది పురుషుడు అయిన జాంబవంతునితో ముడిపడి ఉన్న సందర్భాలను గుర్తు చేస్తూ ప్రకృతిలోని మొదటి ధర్మకర్తలు మాదిగలు అని చాటి చెప్పవలసిన బాధ్యత మాదిగ మేధావులపై ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ముత్యాలరావు, ప్రొఫెసర్ సుభద్ర, సుదర్శన్ బాబు, ఇటుక రాజు, జొన్న కనకరాజు, నరసింహా, సంగీతం రాజలింగం, ప్రొఫెసర్ శోభారాణి, గొర్రె రాజయ్య, జే. కుమారస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# బహుజన్ రాజ్యాధికారం పార్టీ ఆవిర్భావం

## రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బిఆర్పి పార్టీ పని చేస్తుంది....

## రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను సాంబయ్య



సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజ్యాధికారిమే అంతిమ లక్ష్యంగా బహుజన రాజ్యాధికార పార్టీ పని చేస్తదని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను సాంబయ్య చెప్పారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాజకీయ బహుజన్ రాజ్యాధికారం పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా ఈ పార్టీ లోగో తో పాటు విధివిధానాలను ఆవిష్కరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుగా జన్ను సాంబయ్య, ఉపాధ్యక్షులుగా ఎండ్ల రవి ముదిరాజ్ కిసర రజిత, ప్రధాన కార్యదర్శిగా బుర్రి సాగర్, అధికార ప్రతినిధిగా అంకేశ్వర్ రమేష్, కార్యదర్శిగా మధుకర్నాయక్ లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి అండగా ఉంటూ బహుజన మహానీయుల ఆశయాలను ముందుకు తీసుకుపోతాం అన్నారు. ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడి హక్కులకై బిచ్చమెత్తకుండా రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తూ ఆశయం కోసం పనిచేయాలని సంకల్పంతో బహుజన్ రాజ్యాధికార పార్టీ పనిచేస్తదని తెలిపారు. ఆ దిశగా గ్రామ గ్రామాన బహుజన ప్రజలను సమీకరించి రాజకీయ సిద్ధాంతాలు అందిస్తూ ఓటు చైతన్యం కల్పిస్తూ నిస్వార్ధంగా సైనికుల లాగా ప్రజలకు ఎప్పుడు కష్టం వచ్చినా అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిస్తూ రాబోయే రోజులలో బహుజన్ రాజ్యాధికార పార్టీ రాజ్యాధికారం సాధించే అంతవరకు అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ సుద్దాల సురేందర్, భక్తుల సిద్దేశ్వర పటేల్, కొంగల నరహరి తదితరులు పాల్గొన్నారు.

## చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం

### – ఎస్.రామకృష్ణ, జమ్మికుంట పట్టణ సి ఐ



జమ్మికుంట, జూన్ 7 (వాయిస్ టుడే): ఈ నెల 14 న హుజరాబాద్ లోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో మీ ఇష్టం పూర్వకంగా రాజీపడే కేసులలో రాజీపడేటట్లు సద్వినియోగం చేసుకోవాలని, ఫిర్యాది మరియు ముద్దాయి ఇరువర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇరువర్గాల మధ్య చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ్డ దగిన కేసుల్లో ఇరువర్గాల ఆలోచించుకొని వారి ఇష్టపూర్వకంగా చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే కుటుంబ కి చెందిన వారు ఒకే గ్రామంలో,పట్టణంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని సి ఐ సూచించారు.




## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసిన బోయినపల్లి రజక సంఘం సభ్యులు

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) జూన్ 7: బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాం ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి , కరీంనగర్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ బోయినపల్లి మండల గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు, వారి కుల సంఘ భవన అభివృద్ధి పనుల కొరకు , మరియు మడేలేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించమని కోరుతూ శనివారం బండి సంజయ్ కుమార్ ను కలిశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అతి త్వరలో కమ్యూనిటీ భవన నిర్మాణమునకు మరియు దేవాలయ నిర్మాణమునకు నిధులు మంజూరు చేయిస్తానని తెలపడంతో బోయినపల్లి మండల గ్రామ రజక సంఘం నాయకులు ,సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి ,రజక సంఘం అధ్యక్షులు గంగిపెల్లి మొండయ్య ,దుద్దెల మల్లేషం,గంగిపెల్లి రాజశేఖర్,గంగిపెల్లి శ్రీనివాస్,గంగిపెల్లి అనిల్,దుద్దెల లచ్చయ్య, దుద్దెల రాజు, దుద్దెల మల్లేశం(బుచ్చయ్య), కొత్తకొండ రమేష్ మరియు రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వము ధ్యేయం

### జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

జమ్మికుంట జూన్ 7 (వాయిస్ టుడే): పేద ప్రజలకు ఉండడానికి గూడు నీడ ఏర్పాటు చేయడమే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు, జమ్మికుంట మండలంలోని నగురం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు తొమ్మిది ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరై నగురం గ్రామానికి చెందిన అంతటి సంతోష్ కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం రోజున ఇల్లు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి మొగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 9 సంవత్సరాల ప్రభుత్వము హయాంలో ఏ ఒక్క నిరుపేద ప్రజలకు ఇల్లు కట్టించి ఇచ్చిన పాపాన పోలేదని అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనునుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి పేద ప్రజల సమస్యలు తెలుసుకొని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 13 నెలల వ్యవధిలోనే తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడానికి కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగు రం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూర సంపత్ రావు యువజన కాంగ్రెస్ నగురం గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సంపత్ నగురం మాజీ సర్పంచ్ అంతటి విమల సమ్మయ్య చెరుకు దేవేందర్ పోల్సాని శ్రీనివాసరావు కవ్వంపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.31 కోట్లతో ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం

### సీఆర్ఐఎఫ్ నిధులతో 1314 కి.మీల పరిధిలో రోడ్లను విస్తరించాం

### పీఎంజీఎస్ వై కింద మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించాం

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

### ఆసిఫ్ నగర్ లో ఎంపీ లాడ్స్ నిధులతో కూరగాయల మార్కెట్ షెడ్ కు శంకుస్థాపన



కరీంనగర్ రూరల్, జూన్ 07 (వాయిస్ టుడే): కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.31 కోట్ల 12 లక్షల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈరోజు ఉదయం కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ లో 9 లక్షల 50 రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొత్తం పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా రోడ్లను నిర్మిస్తున్నాం. ఈసారి ఈ పథకం కింద దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయి. ఈ కొత్తపల్లి మండలంలో రోడ్ల నిర్మాణం కోసం ఈ ఏడాది 74 లక్షల రూపాయలను విడుదల చేశారు.అందులో భాగంగా ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది."అని పేర్కొన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి కింద రూ. 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించామన్నారు. తెలంగాణలోనే అత్యధికంగా సిఆర్ఐఎఫ్ నిధులను తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లను నిర్మించగలగడం సంతోషంగా ఉందన్నారు. ఇవిగాకుండా ప్రధానమంత్రి సడక్ యోజన కింద వందల కోట్లను ఖర్చు చేసి మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. "కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే...."జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం... కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలోనే కరీంనగర్– జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నం"అని పేర్కొన్నారు.

ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే నిధులతో రాజీవ్ రహదారిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం స్టేట్ హైవేగా ఉన్న ఈరోడ్డు మెయింటెనెన్స్ కు సంబంధించి కాంట్రాక్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడుకుని సమస్యను సెటిల్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే వెంటనే రాజీవ్ రహదారిని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## నేడు భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత్ వర్క్ షాప్



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 7 : భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రాంత్ వర్క్ షాప్ అదివారం హన్మకొండ నయిాం నగర్ లోని వాగ్దేవి కళాశాలలో నిర్వహిస్తున్నట్లు బివిపి ఓరుగల్లు శాఖ ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగే ఈ వర్క్ షాప్ లో వివిధ అంశాలపై బివిపి సభ్యులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పరిదిలోని వివిధ భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు హాజరయ్యే ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిధిగా బివిపి దక్షిణ ప్రాంతీయ ప్రధాన కార్యదర్శి డి. పురుషోత్తం శాస్త్రి, సభాధ్యక్షులుగా బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డి. సుధీర్ కుమార్, గౌరవ అతిధులుగా బివిపి తెలంగాణ ప్రాంత అధక్షులు నాగ శేఖర్ గుప్తా, బివిపి దక్షిణ ప్రాంతీయ సంయుక్త కార్యదర్శి ఇ.డి. నాగరాజు పాల్గొంటారని తెలిపారు.



## మిల్స్ కాలనీ సీఐగా బొల్లం రమేష్

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 07 : వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్ పెక్టర్ గా బొల్లం రమేష్ శనివారం నాడు భాధ్యతలు స్వీకరించారు. 2007 బ్యాచ్ కు చెందిన బొల్లం రమేష్ కు కరీంనగర్ కమిషనరేట్ లో సమర్థవంతమైన అధికారిగా పేరు ఉంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ధర్మ సాగర్ లో సీఐ గా విధులు నిర్వహించారు.

## బక్రీద్ అనేది త్యాగానికి.. విశ్వాసానికి.. విధేయతకు ప్రతీక

### మైనారిటీల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం

### రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ప్రజా ప్రభుత్వం

### బక్రీద్ సందర్భంగా ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని, చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



హనుమకొండ, వాయిస్ టుడే: బక్రీద్ అనేది త్యాగానికి, విశ్వాసానికి, విధేయతకు ప్రతీక అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని హనుమకొండ పెద్దమ్మగడ్డలోని ఈద్గా లో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని ముస్లిం లకు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్రమైన పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీమణులకు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరికి శాంతి, ఆనందం, ఐక్యత కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునన్నారు. ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత, ధైర్యం, భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుందని నాయిని తెలిపారు. ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో, సహనంలో, మానవత్వంలో ఉంటుందని చెప్పారు. ఇవాళ మన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని ఆయన దృష్టిలో ప్రతి మతస్తుడూ సమానంగా గౌరవించబడతారని అన్నారు. మైనారిటీల కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అనేక పథకాలు తీసుకొచ్చారని.. ముస్లిం సోదరులకు కావలసిన మౌలిక వసతులు, మసీదు అభివృద్ధి, గురుకుల పాఠశాలలు, మైనారిటీ కార్పొరేషన్ సహాయాలు ఈ ప్రభుత్వం ప్రాధాన్యతగా చూస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఐక్యతతో కూడిన అభివృద్ధి రాష్ట్రంగా మార్చే దిశగా నడిపిస్తున్నది రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వం అని తెలిపారు. మతసామరస్యాన్ని పరిరక్షిస్తూ, ప్రతి పండుగను ప్రతి వర్గంతో కలిసి జరుపుకుంటున్నామన్నారు. ఈ పవిత్రమైన బక్రీద్ పండుగ మన రాష్ట్రానికి శాంతిని, ఐక్యతను, అభివృద్ధిని తీసుకురావాలని, ప్రతి ఇంటిలో ఆనందాన్ని నింపాలని కోరుకుంటునట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ మరియు స్థానిక నాయకులు,మత పెద్దలు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న బడిబాట

### ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడం లక్ష్యంగా ఇంటింటా ప్రచారం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 7. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడంపై లక్ష్యంగా ప్రభుత్వం బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా బోయినపల్లి మండలంలో రెండవ రోజు కూడా బడిబాట ప్రోగ్రాం కొనసాగింది. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పించే మౌలిక వసతులు , విద్యా బోధన సంబంధించిన కరపత్రాలను అందజేశారుఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులుప్రభుత్వ పాఠశాలలో కల్పించే సౌకర్యాల కోసం తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భూమయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందని , మంచి విద్యా బోధనపుతోపాటు యూనిఫాం, ఉచిత పుస్తకాలు, భోజనం అందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు చూడకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, భూక్యా బిక్కన్ ,రామకృష్ణ ,శ్రీదేవి, సీఆర్పీ జాగురీ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.


వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 8 జూన్ 2025



## ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు 25% ఉచిత సీట్లు కేటాయించాలి

### భీమా సాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు-గిరిజన సంఘం

కరీంనగర్, జూన్ 07 (వాయిస్ టుడే): విద్య హక్కు చట్టం - 2009 సెక్షన్ 12 ప్రకారం ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో బీసీ ఎస్సీ ఎస్టీ, మైనార్టీ, పేద వర్గాల విద్యార్థులకు 25% ఉచిత సీట్లు ఈ విద్యా సంవత్సరం నుంచి కేటాయించాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం వచ్చి దాదాపు 16 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. పేదలకు విద్యా, వైద్యం అందుబాటులోకి తీసుకొస్తే సరిపోతుందని మరే ఉచిత పథకాలు ఇవ్వవలసిన అవసరం పెద్దగా ఉండదని అన్నారు .ప్రభుత్వ సబ్సిడీలు, సహాయంతో నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు 25% ఉచిత సీట్లు ఇవ్వడానికి ముందుకు రావాలని కోరారు.లేనిపక్షంలో విద్యార్థి ,యువజన, సామాజిక సంఘాలతో కలిసి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పాడి రైతులకు అండగా నాగార్జున డెయిరీ - పాడి రైతు బిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

హుజురాబాద్ జూన్ 7 (వాయిస్ టుడే): మంథనపల్లి గ్రామానికి చెందిన మంతెన ఐలయ్య కుమార్తె మంతెన సుకన్య వివాహం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. డెయిరీ తరపున వధువుకు రూ.10,116 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రభాకర్ రావు నాగార్జున డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతు కుటుంబంలో ఆడబిడ్డ పెళ్లికి మట్టెలుగా బదులుగా రూ.10,116 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నాం,అని తెలిపారు. ఇప్పటివరకు 577 మంది ఆడబిడ్డల వివాహాలకు రూ.58,36,932 సహాయం అందించామని వెల్లడించారు.పాడి రైతుల సంక్షేమం కోసం డెయిరీ ద్వారా పశువుల కొనుగోలు రుణాలు, సాధారణ బీమా, ప్రమాద బీమా, లక్ష రూపాయల పశువుల బీమా, తగిన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్టు వివరించారు.ఈ సేవా కార్యక్రమాల వలన రైతులు మమ్మల్ని కుటుంబ సభ్యుల్లా భావిస్తూ విశ్వాసంతో మద్దతు ఇస్తున్నారు,అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ గణేష్ రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్, సీసీఎం మల్లారెడ్డి, సూపర్వైజర్ శ్రీధర్ రావు, స్థానిక ఏజెంట్ నరేందర్ రెడ్డి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గౌడ్ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ముదిగొండ మండలం జూన్ 7 వాయిస్ టుడే : గౌడ్ సామాజికాభివృద్ధికి మరొక మైలురాయిగా నిలిచే గౌడ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న సందర్భంగా, రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో వారి అధికారిక నివాసంలో ఆహ్వానించారు. ఈ ఆహ్వానం పత్రికను గోపా గౌరవ అధ్యక్షులు కేసగాని రాజశేఖర్ గౌడ్ మరియు జిల్లా గౌడ సంఘం ప్రముఖ నాయకులు వట్టికూటి సైదులు గౌడ్ లు స్వయంగా మంత్రి అధికార నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో గౌడ్ కమ్యూనిటీ హాల్ ప్రాముఖ్యత, గౌడ్ కుల విశిష్టత, యువత సాంఘిక బలకేంద్రంగా మారే అవసరం గురించి వివరించారు.

శ్రీనివాస్ రెడ్డి, గౌడ సామాజిక రంగం తమకు రాజకీయంగా, సాంఘికంగా ఎల్లప్పుడు అండగా నిలుస్తున్నది అని అభినందిస్తూ, "ఇలాంటి శ్రమాపరుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేను తప్పకుండా హాజరవుతాను," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఇది గౌడ్ కుల సమైక్యతకు, యువతలో అస్తిత్వ బలాన్ని పెంపొందించడానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచే అవకాశం. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సంఘం కార్యక్రమాలు, శిక్షణలు, సాంస్కృతిక వేదికలు ఏర్పడతాయని ఆశించదగ్గది

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.లక్ష రుణ సౌకర్యం

## కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



తిమ్మాపూర్, జూన్ 07(వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఆర్థికంగా మరింత వెసులుబాటు కల్పించేందుకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్స్ లో మండలానికి చెందిన 416 మమజు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు (ప్రొసీడింగ్స్) పత్రాలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు ఆర్థికంగా చేయూతనిందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా గ్రూపు ల ద్వారా లక్ష రూపాయల మేరకు రుణం పొందేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు విడతల వారీగా ఎలాంటి జాప్యం లేకుండా చెల్లింపులు జరుగుతాయన్నారు. తొలి విడుతగా ఇచ్చే లక్ష రూపాయలను రుణం పొందిన మహిళా సంఘాలకు తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు అదనంగా డబ్బు ఖర్చుకాదని, ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలతో నిర్మాణాలు పూర్తి చేసుకోవచ్చని, ఈ విషయంలో డబ్బు సరిపోదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో అపోహలను తొలగించేందుకు అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడితే ఇటుక, సిమెంట్, ఐరన్ సలాక, సుతారి, కూలీలు, ఇతర ఖర్చు వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండలంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన కొత్తపల్లి గ్రామానికి తొలుత 32 ఇళ్లు మంజూరు చేయగా, కేవలం 14మంది లబ్ధిదారులు మాత్రమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అసంతృప్తిని వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం,విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. పేదలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ముఖ్యంగా విద్యాభివృద్ధికి, విద్యాప్రమాణాల పెంపునకు పూనుకున్నదని ఆయన చెప్పారు. గత బీఆర్ఎస్ హయాంలో విద్య,వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు విద్యను అందించలేకపోయారని, అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడటమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన రంగాలపై దృష్టి సారించిందని ఆయన చెప్పారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు గల రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తియిందని, నిర్మాణాలు సాగనున్నాయని ఆయన చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో భూఆక్రమణలు యధేచ్ఛగా సాగాయని, కాంగ్రెస్ పాలనలో ఆక్రమణలకు అడ్డుకట్టవేశామన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వివిధ వర్గాల ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అభివృద్ధి అధికారి టి. విజయ్ కుమార్, తహసీల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్, ఎంపీవో వి.సురేందర్, ఎస్ఐ కదిరె ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, ఎల్కపల్లి సంపత్, గంకిడి లక్ష్మారెడ్డి,బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, పోలు రాము, రమేశ్, మాచర్ల అంజయ్యగౌడ్, బుడిగె కొండయ్య గౌడ్, చింతల లక్ష్మారెడ్డి, రెడ్డిగాని రాజు, కొత్త తిరుపతిరెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, రాములు యాదవ్, జ్యోతి, పద్మ,ఆశిక్ పాషా, గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు: పోలీస్ కమిషనర్



ఖమ్మం , జూన్ 7 ( వాయిస్ టుడే): విధినిరవహణలో వున్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళ ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు తో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హోటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హోటల్ యజమాని అయిన మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా నమోదు చేసి, అట్టి కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికి ఎస్సై వెళు_న్న విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు,తన అనుచరులతో మరల హోటల్ వద్దకు వచ్చి సాక్ష్యాలుగా ఉన్న హోటల్ సిబ్బందిని మరియు యజమానిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హోటల్ నడవనివ్వనని హోటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో హోటల్ వద్దకు వెళ్ళగా ఎస్సై ఎదురుగానే రాయల రామారావు ఏరాము తో పాటు అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని, వారిని అక్కడి నుండి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్సై గారు వారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామారావు ఏ రాము మరియు అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి విధులకు ఆటంకపరుస్తూ దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం పదిమందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందుతుడు రాయల రామారావు తో పాటు మొత్తం ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావు పై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు.



## సంక్షేమమైనా... సహాయమైనా పొంగులేటి ముందంజ

ఖమ్మం, జూన్ 7 ( వాయిస్ టుడే ): సంక్షేమమైనా సహాయమైనా అందించడంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముందంజలో ఉంటారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం, గొల్లగూడెం, ఏదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్డు, మద్దులపల్లి, జలగంనగర్, నాయుడుపేట, కేబీఆర్ నగర్, రాజీవ్ గృహకల్ప, రెడ్డిపల్లి, ముత్తగూడెం ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన 20మంది వ్యక్తుల కుటుంబాలను ఓదార్చి పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రిగా ఒకవైపు ప్రభుత్వం తరుపున సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దరిచేర్చుతూనే... ఇంకోవైపు తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లోనూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, బాణోతు కిశోర్, భూక్యా సురేష్ నాయక్, బండి జగదీశ్, అజ్మీరా అశోక్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, కందుకూరు వెంకట నారాయణ, యాకుబ్, తిప్పిరెడ్డి వీరా రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేశ్ , బానోతు దివ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బారుగూడెంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఈదుల్ జుహా పండుగ

జమ్మికుంట జూన్ 7 (వాయిస్ టుడే): ఇస్లామీయ చరిత్ర ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదో రోజున జరిగే చాలా ప్రాముఖ్యం గల పండుగ ఈదుల్ జుహా, దీన్నే బక్రీద్ పండుగ అని అంటారు. జమ్మికుంట మండలం బిజిగీర్ షరీఫ్ గ్రామంలో శనివారం నాడు ఈదుల్ జుహా (బక్రీద్)ను ముస్లిం ప్రజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు చేసినారు. ముస్లిం మత గురువు మౌలానా నౌమన్ హాష్మి ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మౌలానా నౌమాన్ హాష్మి ప్రసంగిస్తూ ఓ నిజమైన దైవదాసుడు తన మనోవాక్కాయ కర్మల ద్వారా విశ్వాస పరిపూర్ణతను నిరుపించుకుంటే అల్లాహ్ అతనికి ఎలాంటి మహోన్నత స్థానం ప్రసాదిస్తాడో హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం దృష్టాంతమే నిదర్శమని కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం తనయుణ్ణి (హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం)ను దైవ మార్గంలో సమర్పించడానికి మానసికంగా సిద్ధమైన మరుక్షణం నుండి ఆయనకు ఒక్కొక్క ఆచరణకు ఒక ప్రత్యేకత సంచరించుకున్నదని, ప్రళయం వరకు ఒక్కో ఆచరణ సజీవంగా ఉంటుందని ఈదుల్ జుహా పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణకు గుర్తు చేస్తూ మనకు ఆదర్శంగా నిలిచి వుంటాయని, దైవ మార్గంలో ధన, ప్రాణాల త్యాగానికి సిద్ధం చేయడానికి ప్రతి ఏటా వస్తూ ఎన్నో వరాలను మోసుకొస్తున్నదని కాబట్టి ఇబ్రహీం అలైహిస్సలాం చేసిన మహోన్నత సాంప్రదాయాన్ని



ముగ్ధమైన దైవం దాని పండుగ వేడుకలో ఒక భాగం చేశాడు అదే ఖుర్బాని. ఖుర్బానీ చేసిన జంతు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం నిరుపేదలకు, ఒక భాగం బంధుమిత్రులకు, ఒక భాగం ఇంటి కోసం వాడుకోవాలి.కాబట్టి మనం పండుగ పరమార్ధాన్ని గ్రహించినట్లయితే ఆ మహనీయుల స్ఫూర్తితో మనలో కూడా ఎన్నో సుగుణాలు జనించే అవకాశం వున్నదని నౌమాన్ హాష్మి చెప్పారు. ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలింగనం చేసుకొని సందడిగా కనిపించారు? తమ ఇంట్లో తయారుచేసిన షిర్ కురుమను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సమీర్, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, కార్యదర్శి జమాల్ అష్రాఫ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు సర్వర్, తాజ్, ఆజం, అజ్మత్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో విప్లవాలను తీసుకువస్తాము

## ఆదర్శ రైతు వ్యవస్థను పునర్మించి రైతుల యొక్క అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తాం

### రైతు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కోదండ రెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 7 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మూడు రోజుల రైతు మహోత్సవ పండుగలో భాగంగా ఈరోజు రెండవ రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంక్షేమ కార్పొరేషన్ కోదండ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విప్లవాలని తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటిగా రైతులకు రుణమాఫీ చేసిందని అంతేకాకుండా రైతు సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా జిల్లాల పర్యటనకు వెళ్లి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుతున్నాయా మరియు రైతులు అధికారుల దగ్గర్నుంచి అన్ని రకాల సలహాలు సూచనలు పొందుతున్నారా పంటలు సరిగా పడుతున్నాయా ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకోవడానికి రైతు సంక్షేమ కమిషన్ ఉందని తెలిపారు అంతేకాకుండా ఆదర్శ రైతు వ్యవస్థను తిరిగి తీసుకువస్తామని ఆదర్శ రైతుకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేసి ఆ వ్యక్తి ఆ మండలానికి ఆ ఊరికి సంబంధించిన వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల రైతుల అవసరాలను తీర్చే విధంగా మరియు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా తయారు చేస్తామని అంతే కాకుండా నాబార్డ్ ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు వ్యవసారంగంలో నూతన విప్లవాలను తీసుకొచ్చిన రాజశేఖర్ రెడ్డి ఆనాడు రైతుల సంక్షేమం కోసం పాటుపడ్డారని ఆ తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమమే పరమ వధిగాపనిచేస్తుందని తెలిపారు రైతులకు సకాలంలో రైతు బీమా వర్తింప చేస్తామని వచ్చే వానకాలం కాబట్టి రైతులందరికీ ఇప్పటికే విత్తనాలు అందే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు రైతులకు నాణ్యమైనఉత్పత్తులను అందే విధంగా విత్తనాభివృద్ధి కార్పొరేషన్ ను ఏర్పాటు చేశామని తెలియజేశారు రైతులు ఎక్కువగా ఎరువులను ఉపయోగించకుండా ప్రకృతి వ్యవసాయాన్ని చేసుకోవాలని తద్వారా అధిక లాభాలను పొందవచ్చని మరియు ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోవద్దని ప్రతి రైతుకు మేము అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఈ యొక్క అవకాశాలను ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని త్వరలో రైతులందరికీ ఫార్మర్ కార్డులను అందజేస్తామని ఇప్పటికే చాలామంది తీసుకున్నారని తెలియజేశారు గత ప్రభుత్వం ధరణి పేరుతో గుట్టలకు చెట్లకు పుట్టలకు రైతుబంధు ఇచ్చిందని కానీ ఈ ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులకు అనగా రెండు ఎకరాలు మూడు ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే రైతుబంధు ఇచ్చిందని తద్వారా ప్రభుత్వ ధనం వృధా కాకుండా కాపాడాలని దాన్ని ప్రభుత్వ వేరే కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చని రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంకర్ చందు తదితరులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట, జూన్7 (వాయిస్ టుడే ప్రతినిధి) : జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితరులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను సవరించాలి: రైతు నేత వైవి



సూర్యాపేట, జూన్7 (వాయిస్ టుడే ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ, రైతాంగానికి ఇస్తున్న సబ్సిడీలలో కోత విధిస్తూ, రైతులకు అవసరమైన వ్యవసాయానికి ఉపయోగించే యంత్రాలపై, పనిముట్లపై జీఎస్టీ ల పేరుతో వసూలు చేస్తూ దేశానికి ఎన్నెముకైనా రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, స్వామినాథన్ సిఫార్సులను ఎమ్మెస్పీలో విస్మరించిందని తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం, ప్రకటించిన మద్దతు ధరలను సవరించి , అప్పుల ఊబిలో, చిక్కుకున్న రైతాంగాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పెట్టుబడికి అదనంగా 50 శాతం మద్దతు ధర ఇస్తేనే రైతాంగానికి గిట్టుబాటు అవుతుందని ,క్వింటా వరి ధాన్యానికి 3150/బిమద్దతు ధర ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న సబ్సిడీలను పెంచాలని, వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని ప్రోత్సహించేందుకు సబ్సిడీలు అందించాలని, మద్దతు ధరకు చట్ట భద్రత కల్పించాలని, నకిలీ విత్తన దారులపై పిడి యాక్టు అమలు చేయాలని, రైతాంగం పండించిన అన్ని ఉత్పత్తులపై 50% అదనంగా మద్దతు ధరలు ప్రకటించి అప్పుల ఊబిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

## పాత్రికేయులపై కేసులు పెట్టడం బెదిరింపు చర్యలకు పాల్పడడం సరికాదు

### తెలంగాణ కాంగ్రెస్ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్-తెల్లం నరేష్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 7: పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ.సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భద్రాచలం ఆలయంలో గత కొంతకాలంగా జరుగుతున్న వివిధ అంశాలపై మీడియాలో ప్రచురించిన మీడియా మిత్రులపై ఆలయ అధికారులు కేసులు పెట్టడం సరికాదని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. భద్రాచలం రామాలయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయనే నేపథ్యంలో కొంతమంది మీడియా ప్రతినిధులు వార్తలు ప్రచురించితే ఆలయ అధికారులు కక్షగట్టి కేసులు పెట్టడం సరికాదని. తప్పు జరిగిందంటే దానిని సరిదిద్దుకొని మరోసారి ఆ తప్పు జరగకుండా చూసుకోవాలని కేసులు పెట్టడం వల్ల మీడియా నోరు నొక్కలేరని ఆయన మండిపడ్డారు. శ్రీ సీతారామచంద్రరస్వామి వారి కళ్యాణ పరిస్థితులలో తలంబ్రాల కొనుగోలు,పంపిణీ విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయని మీడియాలో వస్తే దానిపై కక్షగట్టి మత రాజకీయాలకువాడుకోవడం మంచి పద్ధతి కాదని. కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శనానికి వస్తే ఒక రకమైనటువంటి పద్ధతులు పాటిస్తున్నారని,అదే మతతత్వం బిజెపి నాయకులు వస్తే అ క్కున చేర్చుకొనే విధంగా తమ విధులు నిర్వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తక్షణమే కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రయత్నిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా విద్వేషాలను రెచ్చగొట్టకుండా తగువిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి

### హుస్నాబాద్ బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు




వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 7 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు వారు ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ బడి వాటి యొక్క విశిష్టత ఆ స్కూల్లో విద్యను బోధించే ఉపాధ్యాయుల యొక్క విద్యా అర్హతలు మరియు వారు ఏ విధంగా సమాజంలో విద్యార్థులను ప్రముఖ పాత్ర పోషిస్తారు గల వివరాలను తెలియజేశారు అంతేకాకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని విద్యా వ్యవస్థలో నూతన విప్లవాలను తీసుకురావాలని తెలియజేశారు ఈ సందర్భంగా బడిలో చదువుకొని వారి పిల్లలను కూడా చేరే విధంగా ప్రతిరోజు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి ఈ విద్యా సంవత్సరంలో అధిక పిల్లల యొక్క శాతాన్ని పెంచుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి బండిసంజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 7 హుస్నాబాద్ ప్రతినిధి: ఈ రోజు కరీంనగర్ నగరంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గౌ.శ్రీ. బండి సంజయ్ కుమార్ గారిని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ గారు శంకర్ బాబును అభినందించి, కష్టపడి పని చేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోల్లపెల్లి వీరాచారి, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి బానోతు అనిల్ నాయక్, బీజేవైయం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని ఎంపీ డీకే అరుణకు వినతి

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూన్-06 వాయిస్ టుడే: రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలనుపరిష్కరించాలని ఎఫ్ సిఐ, కన్సెంటివ్ చైర్మన్ ఎం పీ, డీ కే, అరుణ కు బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్లు వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం హైదరాబాద్ కార్యాలయంలో అరుణ ను కలిసి రైస్ మిల్లర్లు తమ మిల్లుల సమస్యలను వివరించారు. మిల్లులకు రావాల్సిన పాత బిల్స్ బకాయిలు వెంటనే బిల్లులు విడుదల చేయాలని అభ్యర్థించారు. ఎఫ్ సి ఐ సమస్యలతో పాటు బియ్యం ప్రాసెసింగ్ పై, మిల్లర్ల ను విస్మార్పిస్తే రానున్న రోజుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. వెంటనే రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు. పాత బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు, మిల్లర్ల సమస్యలపై ఎఫ్ సి ఐ చైర్మన్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.



## మున్నూరు కాపు కమిటీ సభ్యులకు సన్మానం

సూర్యాపేట/ మట్టపల్లి: జూన్ 7(వాయిస్ టుడే ప్రతినిధి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు నిత్యా అన్నదాన సత్రంలో సమావేశం జరిగింది. గత నెలలో జరిగిన స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం కు సంబంధించిన జమా ఖర్చు వివరాలు సమర్పించినారు. ఈ సందర్భంగా జరిగిన కమిటీ సమావేశం చర్చలో ప్రతి శనివారం నిర్వహించే నిత్య అన్నదానాన్ని కొనసాగించవలసిందిగా తీర్మానించినారు. అన్నదాన సత్రంలో జరిగిన కళ్యాణోత్సవం మున్నూరు కాపు బిడ్డలైన పరంకుశం వినోద్ కావ్యాల వివాహం సందర్భంగా నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించినారు. అనంతరం జరిగిన సమావేశంలో గత నెలలో జరిగిన స్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో చక్కగా పనిచేసే సుమారు పదివేల మంది భక్తులకు భోజనాలు సదుపాయాలు కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కమిటీ వారిని రాష్ట్ర మున్నూరు కాపు సంఘ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఆవుల రామారావు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సత్రం కన్వీనర్ తోట వెంకయ్య నాయుడు, ఆకుల నాగేశ్వరరావు, పొట్ట జగన్మోహన్ రావు, పాడి కాశి, రామిశెట్టి విజయమ్మ, బజ్జూరి విజయ, శ్రీను, ఆదినారాయణ, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా ఈద్ అల్ అధా వేడుకలు

సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా జూన్-07 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం లో ఈద్ అల్ అధా వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రవక్త ఇబ్రహీం విశ్వాసం విధేయతకు గుర్తుగా ఈద్ అల్ అధా బక్రీద్ పండుగ ను ముస్లిం లు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈద్ ఉల్ అధా ను బక్రీద్,అని కూడా పిలుస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో ఒకటి. చంద్రుని దర్శనాన్ని బట్టి తేదీ ఖండాలలో మారుతుంది.సౌదీ అరేబియా, ఇండోనేషియా, ఒమన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలలో ఈ పండుగ ఒక రోజు ముందు వస్తుంది. ఆ తర్వాత మన భారత దేశం లో ఒక రోజు తర్వాత జరుపుకుంటారు.ఉదయం ఎనిమిది గంటలకు ఉపదేశం మొదలు కాగా ఎనిమిది ముప్పై నిమిషాలకు నమాజ్ ఆచరించడం తో పండుగ లో అతి ముఖ్య చరణం ముగుస్తుంది. ముస్లిం సోదరులు ఒకరి తో ఇంకొకరు ఆలింగనాలు చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.శాంతి భద్రతల దృష్టి పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేశారు.

## మెడికల్ కళాశాలకు పార్థివ అందజేత



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-07వాయిస్ టుడే: తాను మృతి చెందిన తన దేహాన్ని పలువురికి ఉపయోగపడే విధంగా మలచాలనే సంకల్పంతో మృత్యువాత పడిన అనంతరం తన దేహాన్ని కుటుంబ సభ్యుల సహకారంతో మెడికల్ కళాశాలకు అందించాలన్న సంకల్పాన్ని వారి కుటుంబ సభ్యులు నెరవేర్చారు. పలువురు మెడికల్ విద్యార్థులు తన దేహంతో వైద్య వృత్తిలో రాణిస్తారని సంకల్పించిన వారి కోరికను కుటుంబ సభ్యులు నెరవేర్చారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన కీ.శే. పెగడ లక్ష్మి నారాయణ శుక్రవారం రాత్రి సమయంలో అనారోగ్యంతో మృతిచెందగా వారి ఆశయం మేరకు, కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ,ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ వారికి శరీర దానం చేశారు. ,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మా చారిని సంప్రదించగా,ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ వారి సహకారంతో దేహాన్ని వారికిఅందించారు.మరణించి కూడా వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడుతున్న శరీరదాత లక్ష్మి నారాయణ కి నివాళులు అర్పిస్తూ సహకరించిన కుటుంబ సభ్యులు పెగడ రాజమౌళి, రమేష్, అయిలయ్య, పరుష రాములు, చందు, శ్రీనివాస్, ఆంజనేయులు,కిషన్,సూర్యం ల కు ప్రతిమ మెడికల్ కాలేజీ అనాటమీ హెడ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషన్ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, ముత్యాల నరసయ్య, అభినందనలు తెలిపారు..